www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 4 ఫిబ్రవరి 2023

5

తూర్పుగోదావరి



చంద్రబాబు పర్యటనా ప్రాంతాల పరిశీలన

ప్రజాశక్తి-గోకవరం

ఈ నెల 14, 15, 16 తేదీల్లో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు గోకవరంలో పర్యటించనున్న సందర్భంగా దేవీచౌక్ సెంటర్‌ను పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతులు నెహ్రూ, ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ నుంచి చంద్రబాబు తూర్పు గోదావరి జిల్లాలో 3 రోజులు పర్యటిస్తారని తెలిపారు. 14న గోకవరంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాల్లో, జగ్గంపేటలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగరౌతు రామకృష్ణ, పాలూరి బోసుబాబు, గునిపే భరత్, ఈది అశోక్, అడపా భరత్ కుమార్, ఉంగరాల రాము, గూండా శివప్రసాద్, మండిగ గంగాధర్, పోసిన ప్రసాద్, బత్తుల సత్తిబాబు, వెంకటపతి, ఆచంట రాజు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ సామగ్రికి రెక్కలు

- చిన్న ఇళ్లకూ రూ.5 లక్షల అదనపు ఖర్చు
- నిలిచిపోతున్న భవన నిర్మాణాలు
- ఆందోళన చెందుతున్న సామాన్యులు



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో పలు పట్టణాలతో పాటు కీలక మండల కేంద్రాల్లో భవన నిర్మాణాలు నిలిచిపోతున్నాయి. నెల రోజులుగా సిమెంటు, స్టీల్ ధరలు అంతకంతకూ పెరగడమే కారణమని బిల్డర్లు చెబుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో భవన నిర్మాణ రంగం ఆశించిన స్థాయిలో నిర్మాణాలు జరగడం లేదు. ఈ నేపథ్యంలో డిమాండ్ తక్కువగా ఉన్నప్పుడు ధరలు కూడా తగ్గుతాయి. ఈ ప్రకారమైతే సిమెంట్, స్టీల్ ధరలు తగ్గాలి. ఇందుకు విరుద్ధంగా వాటి ధరలు పెరుగుతుండడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. కరోనా వల్ల సగానికి పైగా పతనమైన వ్యాపారాలు ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్న తరుణంలో ధరల పెంపుతో నిర్మాణాలు కుదేలై వ్యాపారాలు కూడా తగ్గిపోతున్నాయని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. పెరిగిన ధరల వల్ల ఆరు నెలలు క్రితంతో పోలిస్తే సింగిల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణానికి రూ.3 నుంచి రూ. 4 లక్షలు అదనపు భారం పెరిగిందని చెబుతున్నారు.

స్టీల్ టన్నుపై రూ.5 వేల పెంపు

స్టీల్ ధరలు వారంలో టన్నుపై రూ.5 నుంచి 6 వేలు పెరిగింది. ప్రముఖ కంపెనీల గ్రేడ్–1 రకం స్టీల్ వారం క్రితం టన్ను రూ.73 వేలు ఉంటే.. తాజాగా రూ.78 వేలకు చేరింది. టన్నుపై రూ.5 వేలు పెరిగింది. విశాఖ స్టీల్ రూ.65 వేల నుంచి రూ.71 వేలకు చేరింది. అంటే.. రూ.6 వేలు పెరిగింది. సాధారణ కంపెనీలకు చెందిన గ్రేడ్–2 రకం స్టీల్ రూ.56 వేల నుంచి రూ.61 వేలకు చేరింది. టన్నుపై రూ.5 వేలు పెరిగింది. డబుల్ బెడ్‌రూం ఇంటికి 2.5 నుంచి 3 టన్నులు అవసరమని ఇంజనీర్లు అంటున్నారు. ఈ లెక్కన పెరిగిన ధరలతో పోలిస్తే రూ.15 వేలకు పైగా భారం తప్పడం లేదు. గతంలో ఇటుక రూ.6 ఉంటే తాజాగా నాణ్యతను బట్టి రూ.8–10పైమాటే. ఇసుక ట్రాక్టర్ కొంటే టిప్పర్‌కు రూ.30 వేలకు పైగా పలుకుతుంది. పెట్రో ధరలు పెరగడంతో రవాణా ఖర్చులు పెరిగాయంటున్నారు. భవన నిర్మాణాలకు కావాల్సిన చెక్క సామాగ్రి, ఎలక్ట్రికల్, పెయింట్స్ (రంగులు), టైల్స్, గ్రానైట్ బండలు.. ఇలా అన్ని రకాల సామాగ్రి ధరలు పెరిగాయని బిల్డర్లు అంటున్నారు.

సిమెంట్ బస్తాపై రూ.70 పెంపు

ప్రముఖ బ్రాండెడ్ సిమెంట్ కంపెనీలు రెండు మూడు రోజులకు ఒకసారి ధరలు పెంచుతున్నాయి. కంపెనీల సేల్స్ మేనేజర్లు ధరలు పెరుగుతున్నట్లు నాలుగైదు రోజు ముందే మెసేజ్ పెట్టి.. ఆరోజు ధరలకే డీలర్లు తీయమంటూ ఆదేశాలు ఇస్తున్నారు. ధర పెరుగుతుందని వర్తీలకు అప్పులు చేసి మరీ డీలర్లు ఆర్డర్లు బుక్ చేస్తున్నట్లు ఒక వ్యాపారి తెలిపారు. ఈ వారం రోజుల్లో ప్రముఖ బ్రాండెడ్ కంపెనీలు మూడుసార్లు ధర పెంచారు. ఈ లెక్కన బస్తాపై రూ.70 వరకు పెరిగింది. డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టుకోవాలంటే 950 బస్తాలకు పైగా సిమెంట్ అవసరమని ఓ బిల్డర్ తెలిపారు. సొంతంగా ఇల్లు కట్టుకుంటే వెయ్యి బస్తాలు పైగా అవసరం. ఈ లెక్కన కొత్త ఇల్లు కట్టుకునేవారికి వారం రోజుల్లోనే రూ.65 వేల నుంచి రూ.70 వేలు సిమెంట్ రూపంలో అదనపు భారం తప్పడం లేదు.

భవన నిర్మాణ రంగం కుదేలు

కరోనా కారణంగా కుదేలైన భవన నిర్మాణ రంగం ధరల పెరుగుదల కారణంగా మరోసారి సంక్షోభం తలెత్తుతోంది. స్టీల్, సిమెంట్ వ్యాపారాలు సగానికిపైగా పడిపోయాయి. వారం క్రితం ప్రముఖ కంపెనీల గ్రేడ్–1 స్టీల్ టన్ను రూ.73 వేల నుంచి రూ.78 వేలకు, విశాఖ స్టీల్ రూ.65 వేల నుంచి రూ.71 వేలకు పెరిగింది. సిమెంట్ బస్తా రూ.50 నుంచి రూ.70 చొప్పున పెరిగింది. ఈ నేపథ్యంలో దాదాపుగా నిర్మాణాలన్నీ ఆగిపోతున్నాయి. కార్మికులకు ఉపాధి కరువవుతోంది.

- కెవిఎల్ఎన్.ప్రసాద్, బిల్డర్, రాజమహేంద్రవరం.

ధరల పెరుగుదలతో అంచనాలు మార్పు

సొంతిల్లు కట్టుకోవాలని రూ.35 లక్షల అంచనాతో ఇంటి నిర్మాణం గతేడాది ప్రారంభించాను. కొంతకాలం ఇసుక కొరత వేధించింది. స్లాబ్ దశకు చేరుకునేసరికి సిమెంట్ ధరలు అమాంతంగా పెరిగాయి. స్టీల్ ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయి. ఫలితంగా ఇంటి నిర్మాణ వ్యయం అంచనా తారుమారయ్యింది. ప్రస్తుత పరిస్థితుల్లో బయట ఎక్కడ అప్పు కూడా పుట్టడం లేదు. ఈ పరిస్థితుల్లో ఇల్లు పూర్తి చేసేదెలా అనే సందేహం వెంటాడుతోంది.

- జి.రాఘవేంద్ర, రాజమహేంద్రవరం.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్, గోకవరం



ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి వనిత

రాష్ట్ర ప్రభుత్వం మహిళలు సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. శుక్రవారం కొవ్వూరు 5వ వార్డులో గడప గడపక మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి వనిత పాల్గొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని వనిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడేళ్లలో పేదవారికి ప్రయోజనం జరిగిందని, పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హులకు పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఎవరి చుట్టూ తిరగనవసరం లేకుండా వాలంటీర్ల ద్వారా ఇంటికే వచ్చి అర్హులకు పథకాలను వర్తింపజేస్తున్నారని మంత్రి తెలిపారు. జగనన్న ప్రభుత్వం ఇచ్చిన హామీలే కాదు ఇవ్వని హామీలు అమలు చేసి ప్రజల మనసులో ఉన్నారని మంత్రి తెలిపారు. పేదల ఇంటి కల నెరవేర్చే దిశగా, రాష్ట్రంలో 32 లక్షల ఇళ్ల స్థలా పట్టాలు ఇచ్చి, ఇళ్లు కట్టించి ఇస్తున్నట్టు చెప్పారు. అర్హత ఉండి ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకుంటే 90 రోజుల్లో ఇంటి స్థలం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి కోడూరి శివరామకృష్ణ, మున్సిపల్ చైర్మన్ భావన రత్నకుమారి, వైస్ చైర్మన్‌లు మన్నే పద్మ, గండ్రోతు అంజలీదేవి, 5వ వార్డ్ కౌన్సిలర్ మద్దిపట్ల సాయి గీత, ఎఎంసి మాజీ చైర్మన్ బండి అబ్బులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకూ లబ్ధి చేకూరుతోందని జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. గోకవరంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్‌ఎ చంటిబాబు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

ప్రాచీన తెలుగు సాహిత్యంపై అధ్యయనం

ప్రజాశక్తి-రాజానగరం



పరిశోధన పత్రాలు సమర్పిస్తున్న ఆచార్యులు

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో 'ప్రాచీన తెలుగు సాహిత్యం–చారిత్రక, సామాజిక, సాంస్కృతిక దక్పథాలు' అనే అంశంపై నిర్వహించిన మూడు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం రెండో రోజుకు చేరుకుంది. జాతీయ సదస్సు సంచాకులుగా ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, కన్వీనర్‌గా డాక్టర్ తరపట్ల సత్యనారాయణ వ్యవహరించారు. యూనివర్సిటీలోని నన్నయ, తిక్కన, ఎర్రన పేర్లతో ఏర్పాటు చేసిన సభావేదికలపై తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ డాక్టర్ కరిమిండ్ల లావణ్య, ఆంధ్రవిశ్వవిద్యాలయం గౌరవాచార్యులు వెలమల సిమ్మన్న, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరిశంకర్, నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం తేళ్ల అరుణ, హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయ తెలుగుశాఖ ఆచార్య డి.విజయలక్ష్మి, ప్రముఖ రచయిత్రి డాక్టర్ చిల్లర భవానీదేవి, లయోలా కళాశాల డాక్టర్ గుమ్మా సాంబశివరావు, పరిశోధన పత్రాలను సమర్పించారు.

ఆర్‌టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- నిడదవోలు



ధర్నా చేస్తున్న కార్మికులు, నేతలు

ఆర్‌టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎస్‌డబ్ల్యుఎఫ్ నిడదవోలు డిపో కమిటీ గౌరవాధ్యక్షుడు జువ్వల రాంబాబు డిమాండ్ చేశారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో డిపో వద్ద శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఉద్యోగ భద్ర కల్పించేలా విడుదల చేసిన సర్క్యుర్ నెం 1, 2019ను విధిగా అమలు చేయాలని కోరారు. అక్రమ ప్రమోషన్ల సాకుతో 2096 మందికి నిలిపివేసిన పిఆర్‌సి ఫిక్సేషన్ అమలు చేయాలన్నారు. లీవ్ ఎన్‌క్యాష్ మెంట్ ఆర్‌పిఎస్ 2019 బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పి.ఆనందకుమార్, కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి పి.సుధాకర్ పాల్గొన్నారు.

మిథ్యగా మారిన విదేశీ విద్య

రాజమహేంద్రవరం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్యార్థులకు విదేశీ విద్య మిథ్యగానే మిగులుతోందని టిడిపి బిసి మైనారిటీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్ అన్నారు. జగన్ అవగాహన రాహిత్యంతో రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ విధానాల కారణంగా విదేశాల్లో చదువుకునే అవకాశాన్ని విద్యార్థులు కోల్పోవలసి వస్తోందన్నారు.

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

ప్రజాశక్తి-కోరుకొండ

స్థానిక ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా శుక్రవారం మండలంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. గాడాల గ్రామంలో సుమారు రూ.21.8 లక్షలతో నిర్మించిన నూతన రైతు భరోసా కేంద్రం భవనం, రూ.17.5 లక్షలతో నిర్మించిన నూతన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాబార్డు నిధులు సుమారు రూ.2.5 కోట్లతో నిర్మించిన 12 అదనపు తరగతి గదులను ప్రారంభించారు. ఎస్‌సి పేటలో తాగునీటి పైపులైను, పశ్చిమగోనగూడెంలో రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ క్లినిక్, ఓవర్‌హెడ్ ట్యాంకును ప్రారంభించారు. పదివేల లీటర్ల సామర్థ్యం జిఎల్ఆర్ ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కోటికేశవరం, కోటి గ్రామాల్లో జలజీవన్ పథకంలో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకులను ఎంఎల్‌ఎ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో రాజానగరం మార్కెట్ కమిటీ అధ్యక్షులు నక్కా రాంబాబు, ఎంపిపి ఉల్లి సూర్యకుమారి, జెడ్‌పిటిసి క్రరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కార్టూన్ 'నిజం'



సమీక్షలో మాట్లాడిన విషయాలు కూడా టాపింగ్ అయ్యాయి సార్..!!

మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన

ప్రజాశక్తి-కడియం

స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్లో మాదక ద్రవ్యాల వల్ల దుష్ప్రభావాలపై ఆటోడ్రైవర్లకు కడియం సిఐ తిలక్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో యువత, విద్యార్థులు గంజాయి, సారా సేవించడంతో పాటుగా విక్రయాలు జరుపుతున్నట్టు తెలుస్తోందన్నారు. ఇటీవల మండలంలోని దుళ్ల గ్రామానికి చెందిన యువకుడు మాదక ద్రవ్యాలతో పట్టుబడినట్టు చెప్పారు. ఆటోల్లో రోజువారీ ప్రయాణికుల్లో ఎవరైనా అనుమానితులు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మీకు తారసపడిన యువకులు, విద్యార్థులు, ప్రజలు అనుమానాస్పదంగా ప్రవర్తించినా, మత్తు పదార్థాలు సేవించినట్టు కనిపించినా తమ స్టేషన్‌కు తెలియపరచి సహకరించాలని కోరారు. దూరప్రాంతాలకు, ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్ళినప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మత్తుపదార్థాలకు దూరంగా ఉంటూ మిమ్మల్ని మీరు కాపాడుకుంటూ కుటుంబాలను పోషించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకట రమణ, సిబ్బంది, అధిక సంఖ్యలో ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

నర్సరీలతో విశ్వనాథ్‌కు అనుబంధం

ప్రజాశక్తి-కడియం

కడియం నర్సరీలతో కళాతపస్వి కె.విశ్వనాథ్‌కు ఎంతో అనుబంధం ఉందని ఇండియన్ నర్సరీ మెన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పల్ల సుబ్రహ్మణ్యం అన్నారు. సినీ సంగీత సాహిత్య దిగ్గజాల్లో ఒకరైన విశ్వనాథ్ మృతి తమను కలిచివేసిందన్నారు. వెంకన్న చారిటబుల్ ట్రస్ట్ తరఫున సుబ్రహ్మణ్యం, చైర్మన్ పల్ల సత్యనారాయణమూర్తి, డైరెక్టర్లు గణపతి, వెంకటేష్, వినయ్ నివాళులు అర్పించారు. సూత్రధారులు, చిన్నబ్బాయి చిత్రం షూటింగ్ తమ నర్సరీలో జరిగాయని గుర్తు చేసుకున్నారు.

తహశీల్దారుకు ఘన సన్మానం

ప్రజాశక్తి-తాళ్లపూడి

కష్టపడి విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగికీ ప్రజా మన్ననలతో పాటు అవార్డులు కూడా వస్తాయని తహశీల్దారు టి.రాధిక అన్నారు. ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని రకాల పనులూ దిగ్విజయంగా పూర్తి చేసినందుకు ఆమె ఉత్తమ సహాయ రిటర్నింగ్ అధికారిగా కలెక్టర్ నుంచి పురస్కారం అందుకున్నారు. దీంతో ఆమెను శుక్రవారం కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఎఎస్ఒగా అవార్డు అందుకున్న జోడాల వెంకటేశ్వరరావును కూడా సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిటి అహ్మద్, రీ సర్వే డిటి భారతి, ఆర్ఐ కాంతి రేఖ పాల్గొన్నారు.

సంస్కృత సాహిత్యంపై అవగాహన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవ కుమారి ఆధ్వర్యంలో శుక్రవారం సంస్కృత సాహిత్యంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జెబి.చక్రవర్తి మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం, మంచి విలువల గురించి అందరూ తెలుసుకోవాలన్నారు. ఉన్నత భావాలతో కూడిన వ్యక్తిత్వం ఉన్నత స్థానాలకు తీసుకువెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.రాజేశ్వరీదేవి, ఎవిఎన్‌డి.శ్రీనివాస్, ఎం.వెంకాయమ్మ, కె.వీరలక్ష్మి విద్యార్థినులు పాల్గొన్నారు.

ఇసుక ర్యాంపులో వివాదం

ప్రజాశక్తి - సీతానగరం

మునికూడలి ఇసుక ర్యాంపులో అనుమతులు లేకుండా తవ్వకాలు జరపడంపై జెపి వెంచర్స్ సిబ్బందికి, మరో ఇద్దరికి మధ్య వివాదం రేగింది. మునికూడలి ఇసుక ర్యాంపులో తవ్వకాలు జరుపుతున్న జెపి వెంచర్స్ ప్రక్కనే సుబ్రహ్మణ్యం, దొరబాబు అను వారు ర్యాంపు ప్రారంభించారు. ఉదయం నాలుగు లారీల ఇసుక తోలారు. మరో రెండు లారీల్లో ఇసుక ఎగుమతి చేస్తుండగా జెపి సిబ్బంది అడ్డుకోవడంతో వివాదం చెలరేగింది. వివాదం కాస్తా పోలీసులకు తెలియడంతో ఎస్ఇబి ఎఎస్‌పి సోమశేఖర్, సిఐ అప్పారావు, కోరుకొండ సిఐ ఉమామహేశ్వరరావు, సీతానగరం ఎస్ఐ శివనాగబాబు సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. ఇసుక తవ్వకాల ప్రాంతంలో సీతానగరం మండలం, తాళ్ళపూడి మండలాలకు చెందిన ప్రభుత్వ భూమి ఉండడంతో వివాదం రేగింది. తాళ్లపూడి మండల సర్వేయర్ వినీల్ ప్రసాద్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీసులు, గనులు మరియు భూగర్భ శాఖల అధికారుల పర్యావేక్షణలో సర్వే నిర్వహించారు. సర్వేలో 33 సర్వే నెంబర్ తాళ్ళపూడి మండలం ప్రక్కిలంకలో నదీపాయలో 257 ఎకరాల భూమిగా నిర్ధారించారు. దీంతో జెపి సిబ్బంది మొదటి తప్పుగా అంగీకార పత్రం రాయించుకున్నారు.

మెగా వైద్య శిబిరంలో విశేష సేవలు

ప్రజాశక్తి -దేవరపల్లి



వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు

మానవత స్వచ్ఛంద సేవ సంస్థ, ఏలూరు ఆశ్రమ్ ఆసుపత్రి వైద్య బృందం ఆధ్వర్యాన దేవరపల్లిలోని కేశిరాజు వెంకట రాజు, పాలకోడేటి వీర్రాజు కళ్యాణ మండపంలో మెగా శిబిరాన్ని శుక్రవారం ప్రముఖ వైద్యులు డాక్టర్ కేశిరాజు కాశీ విశ్వనాథ్ ప్రారంభించారు ఈ వైద్య శిబిరానికి ప్రజలు భారీగా తరలి వచ్చారు. ఆశ్రమ్ హాస్పిటల్ వైద్యులు 10 విభాగాలు ఏర్పాటు చేసి విశేష సేవలందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆశ్రమ్ హాస్పిటల్ పిఆర్ఒ మాట్లాడుతూ దేవరపల్లి మండలంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలు గురించి వివరించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య సేవలు వినియోగించుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మానవత మండల అధ్యక్షులు బండి సూర్య ప్రకాష్ రావు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా హెల్త్ డైరెక్టర్ బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత జిల్లా కార్యవర్గ సభ్యులు బల్ల సూర్యచక్రం, కేసిరాజు వెంకట రాజ్ కుమార్, కేశిరాజు సీతారామయ్య, పప్పు వెంకట రామారావు, నారాయణ, విశ్వేశ్వరరావు, ఎంపిటిసి సత్తి జగదీశ్వరరెడ్డి, ఈడ్పుగంటి నాగేశ్వరరావు, తీగల రాజా, మాధవరపు వెంకటేశ్వరరావు, పచ్చ రామ్‌గోపాల్, చీకట్ల వెంకటరావు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యాన అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-గోపాలపురం



అన్నదానం చేస్తున్న వెంకటరాజు

పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు అన్నారు. శుక్రవారం గోపాలపురం చెక్ పోస్ట్ సెంటర్ వద్ద పార్టీ ఆధ్వర్యాన అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడుతూ ప్రతి పేదవానికీ పట్టెడు అన్నం అందించేందుకు 2014లో పలు ప్రాంతాల్లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయగా వైఎస్.జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్‌లను నిర్వీర్యం చేశారన్నారు. టిడిపి అధికారంలో లేకపోయినప్పటికీ గోపాలపురంలో పార్టీ నాయకులు ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రతి శుక్రవారం పేదవారికి కడుపు నింపేందుకు అన్న క్యాంటీన్ ప్రారంభించడం ఎంతో గర్వకారణమని చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత అన్న క్యాంటీన్‌ను ప్రారంభించి ప్రతిరోజు ఆహారం అందిస్తామని హామీ ఇచ్చారు. పేదవారి కడుపు నింపే తెలుగుదేశం ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలో తెచ్చేందుకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గుటెన్‌బర్గ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-తాళ్లపూడి

గుటెన్‌బర్గ్ అచ్చు యంత్రాన్ని కనుగొన్న మహోన్నత వ్యక్తి అని రాగోలపల్లి పాఠశాల హెచ్‌ఎం దున్నా దుర్గారావు అన్నారు. గుటెన్‌బర్గ్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పాఠశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ అచ్చు యంత్రాన్ని కనిపెట్టకముందు ప్రతి పదాన్ని కాగితాలపై రచించే వారిని యంత్రం కనుగొన్న తర్వాత కొయ్య తదితర దిమ్మలతో చిత్రాలను బొమ్మలను ముద్రించి భావితరాలకు బర్గ్ అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

వాలంటీర్ మాధురికి అభినందన

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని కొవ్వూరుపాడు వాలంటీర్ సేవలను పలువురు గ్రామస్తులు అభినందించారు. గ్రామానికి చెందిన వృద్ధురాలు నక్కా దుర్గమ్మ ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో వైద్యం పొందుతోంది. ఆమెకు వాలంటీర్ మరపట్ల మాధురి పెన్షన్ డబ్బులను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వృద్ధురాలికి అందించింది. దీనిపై ఆమెను పలువురు అభినందించారు.

వినయ విధేయతలు అవసరం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

విద్యార్థులకు వినయ విధేయతలు ఎంతో అవసరమనితిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు అన్నారు. కాతేరులోని విద్యాసంస్థల ఆవరణలో నాగాబట్ల కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో వింజమూరి సుబ్బారావు బృందం నిర్వహించిన సరస్వతీ హోమంలో తిరుమలరావు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు, మంచి బుద్ధిని కలిగి ఉండాలని, పెద్దల యెడల వినయవిధేయలు పాటించాలని తెలిపారు.

బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యం

ప్రజాశక్తి-నిడదవోలు



సభలో పాల్గొన్న జనం

బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా బిఎస్‌పి పని చేస్తుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బి.పరంజ్యోతి అన్నారు. జనవరి 26 నుంచి ఫిబ్రవరి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న చైతన్య యాత్ర శుక్రవారం నిడదవోలు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక ఎబిఎస్ టౌన్ హాల్లో పి.విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఆయన మాట్లాడారు. దేశంలో మోడీ పరిపాలన బహుజనులకు ఎంతో ప్రమాదకరంగా మారిందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రభుత్వం మార్చేయడానికి ప్రయత్నిస్తోందని, దీన్ని బహుజనులంతా ప్రతిఘటించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో ఆర్డినేటర్స్ ఎల్.రాజారావు, మల్లికల్ గడ్డం సంపదరావు, గుమ్మాపు చిత్ర సేన్, తిరుపతిరావు, కొల్లాబత్తుల సత్యం, పి.కనకమహాలక్ష్మి, వెన్నాపు సుధాకర్, బయ్యే మునీంద్ర, తాడేపల్లి రాజన్నబాబు, అంబటి పుల్లారావు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-కడియం

మండలంలోని మురమండలో వైసిపి కార్యాలయాన్ని శుక్రవారం పార్టీ రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ప్రారంభించారు. స్థానిక పార్టీ సీనియర్ నాయకుడు వెంపాటి గంగారావు చౌదరి నివాసంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చందన మాట్లాడుతూ పార్టీ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి, పార్టీ సమావేశాలకు, కన్వీనర్లు, గృహసారథులు సమావేశం అవ్వడానికి ఈ కార్యాలయం వీలుగా ఉంటుంది చందన అన్నారు.

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో యువకునికి జైలు

ప్రజాశక్తి - అలమూరు

బైకుల చోరీ కేసులో యువకునికి రెండేళ్ల జైలు, రూ.వేయి జరిమానా విధిస్తూ జడ్జి కె.దీపాదైవకృప శుక్రవారం తీర్పునిచ్చారని ఎస్ఐ ఎస్.శివప్రసాద్ తెలిపారు. అలమూరుకు చెందిన గండేటి నరసింహ (20) మూడు ప్రాంతాల్లో మూడు బైకులు దొంగిలించాడన్నారు. ఈ కేసుల్లో నరసింహను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు. నేరం రుజువు కావడంతో రెండేళ్ల కఠిన కారాగార శిక్ష, 1,000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారన్నారు. పిపి వి.శ్రీరాములు వాదనలు వినిపించారన్నారు. హెడ్ కానిస్టేబుల్ జి.ప్రభాకర్ కేసులో సహకరించారన్నారు.

రైలు కిందపడి హెచ్ఎం ఆత్మహత్య

ప్రజాశక్తి-నిడదవోలు

నిడదవోలు నవాబుపాలెం రైల్వే స్టేషన్ మధ్యలో శుక్రవారం నిడదవోలు రాయిపేటకు చెందిన హెచ్ఎం వి.శ్రీనివాసరావు (56) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు నిడదవోలు జిఆర్పి హెచ్ సి డి.శ్రీనివాసరావు తెలిపారు. శ్రీనివాసరావు చెన్నాయిగూడెం స్కూల్లో హెడ్మాస్టర్గా పని చేస్తున్నారు, ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిపారు. ఆ బాధను తాళలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు భావిస్తున్నారు.

పాస్టర్పై గుర్తు తెలియని వ్యక్తి దాడి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పెద బ్రహ్మదేవంలోని పాస్టర్ ఓగు విలియమ్స్పై గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి కొడవలితో దాడి చేయగా ఆయన తీవ్రంగా గాయాల పాలయ్యారు. సామర్లకోట పోలీసుల కథనం ప్రకారం పెదబ్రహ్మదేవంలోని మంచినీటి చెరువు వద్ద గల చర్చిలో పాస్టర్గా పనిచేస్తున్న విలియమ్స్ గురువారం రాత్రి ఇంట్లో నిద్రపోతుండగా రాత్రి ఒంటిగంట సమయంలో గుర్తు తెలియని వ్యక్తి మంకీ క్యాప్ ముసుగు ధరించుకుని గోడ దూకి వచ్చి కొడవలితో దాడికి పాల్పడ్డాడు. విలియమ్స్ పెద్దగా కేకలు పెట్టడంతో ఆ వ్యక్తి పరారయ్యాడు. ఈ దాడిలో విలియమ్స్ కళ్లకు, చేతులకు, ముఖానికి రక్తపు గాయాలు కాగా ఆతనిని చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న సామర్లకోట పోలీసులు పాస్టర్ నివాసం ఉంటున్న చర్చి, ఇంటి పరిసర ప్రాంతాలను, సిసిటీవి ఫుటేజీలను పోలీసులు పరిశీలించారు. పాస్టర్ విలియమ్స్ భార్య కుమార్తె ఓరిస్సాలో ఉంటుండగా కుమారుడు ఉద్యోగరీత్యా హైదరాబాదులో నివాసం ఉంటున్నారు. విలియమ్స్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైకు చోరీపై ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

చినకొండేపూడిలో తన ద్విచక్ర వాహనం చోరీకి గురైందని భీమవరపు రాజా సూరి సీతానగరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చినకొండేపూడిలో వర్కుసాప్ విధిలో ఉన్న ఇంటివద్ద పార్కు చేసిన హీరో స్ప్లెండర్ బైకును గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు ఫిర్యాదు చేశారు. సీతానగరం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సమర్థవంతంగా సేవలందించాలి

- సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం పరిశీలనలో అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్

ప్రజాశక్తి - కాకినాడ

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య సమాచార వారధిగా సమాచార, పౌర సంబంధాల శాఖ జిల్లా విభాగం సమర్థవంతమైన సేవలు అందించాలని అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ కోరారు. శుక్రవారం ఆయన స్థానిక రామారావు పేట శేషగిరిరావు వీధిలోని కాకినాడ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సమాచారాన్ని డిఐపిఆర్ఓ, కార్యాలయ ద్వారా ప్రజలకు తెలియజేస్తున్న విధానం, ఇందుకు వివిధ సమాచార మాధ్యమాలతో ఏర్పరచుకున్న సమన్వయం గురించి ఆయన ఆ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మీడియా సంస్థల ప్రోత్సాహం, జర్నలిస్టుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, వాటిని జిల్లాలో అమలు చేస్తున్న తీరును, మీడియా రంగంలో శరవేగంగా వస్తున్న మార్పులు, తదనుగుణంగా ఎప్పటికప్పుడు తాజా సమాచారం అందించే దుకు చేపడుతున్న విధానాలు, అవాంఛిత పోకడలను నిరోధించేందుకు అనుసరిస్తున్న వైఖరుల గురించి డివిజనల్ పిఆర్ఓ పి.రవి ఆయనకు వివరించారు. ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేసి, వాటిని లక్షిత వర్గాల ప్రజలు సమగ్రంగా సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన వారిని కోరారు.కార్యక్రమంలో పిఆర్ఓలు కె.రవి, ఆఇఓ, ఎపి సూపరింటెండెంట్ ధర్మారావు, ఎఇఆ సిద్దాంతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


జిల్లా సమాచార కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎసి ప్రఖర్ జైన్

ఆదిత్యలో అదిత్ -2కె 23 ప్రారంభం


జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో అజిత్కుమార్, నిరజీకుమార్, సుగుణారెడ్డి

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య గ్లోబల్ బిజినెస్ మేనేజ్మెంట్ స్కూల్ ఆడిటోరియంలో అదిత్-2కె23 కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎస్.సుగుణ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వి.డి.ఎం వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య అజిత్కుమార్, రాక్ సెరా మిక్స్ హెచ్ఆర్హెడ్ టి.నిరజీకుమార్లు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుగుణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సజనాత్మక ఆలోచనలకు అద్దం పట్టే విధంగా ఈ అదిత్ 2కె23 లో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్కెటింగ్, ఫైనాన్స్, మానవ వనరులు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతి లతో పాటు ప్రశంసా పాత్రలను అందజేయనున్నట్లు ఆమె తెలియజేశారు. ప్రిన్సిపాల్ డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో గల 25 బిజినెస్ కళాశాలల కు చెందిన 450 విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక నత్యాలతో స్వాగత కార్యక్రమం, ఏర్పాటుచేసిన స్టాల్స్ ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎ.విజయ భార్గవి, మేనేజ్మెంట్ విభాగాధిపతి ఎం.గోవర్ధన్ రెడ్డి, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిత్య టెక్నికల్ హబ్ 7వ వార్షికోత్సవం

సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలోటెక్నికల్ హబ్ ప్రారంభించి నేటికి 7 ఏళ్ళ పూర్తి అయిన సందర్భంగా టెక్నికల్ హబ్ టీమ్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. టెక్నికల్ హబ్ సిఇఒ బాబ్జి నీలం టెక్నికల్ హబ్ ప్రస్థానం గురించి వివరించారు. ముఖ్య అతిథిగా ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి మాట్లాడుతూ 2016లో ప్రారంభించిన ఈ టెక్నికల్ హబ్ నేడు 40 శాతంపైగా విద్యార్థులకు ఎంతో ఉత్సాహంతో నమ్మకంతో శిక్షణ అందించి, 31.31 లక్షల అత్యుత్తమ వార్షిక వేతనంతో ఉద్యోగాలు సాధించే విధంగా తర్ఫీదు ఇచ్చామన్నారు. శిక్షణ అందిస్తున్న టెక్నికల్ హబ్ సిబ్బందికి, విద్యార్థులకు, తల్లితండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆదిత్య చైర్మన్ శేషారెడ్డి మాట్లాడుతూ నేటి తరాలకు బంగారు భవిష్యత్తును అందిస్తున్న టెక్నికల్ హబ్ సీఈవో నీలం బాబ్జికి ప్రత్యేక అభినందనలు తెలిపారు అనంతరం టెక్నికల్ హబ్ లో వివిధ రంగాలలో విశేష కృషి చేసిన సిబ్బందికి అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డోలా సంజయ్ సుబ్రహ్మణ్యం, ఫార్మసి కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె. రవిశంకర్, డి. సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



టెక్నికల్ హబ్ వార్షికోత్సవంలో మాట్లాడుతున్న వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి

ధనబాబు మృతికి పలువురి సంతాపం

ప్రజాశక్తి విలేకర్లు

దళిత నాయకుడు, లిబరేషన్ జిల్లా కార్యదర్శి సభ్యుడు మసకపల్లి ధనబాబు (41) ఆకస్మిక మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ధనబాబు పేదల ఇళ్ల స్థలాల సాధన, దళిత, గిరిజన సమస్యల పరిష్కారానికి నిర్వహించిన అనేక పోరాటాల్లో స్వర్ణ పాల్గొనే వారన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పాతపాటి సోమరాజు, సిఐటియు నాయకులు పిల్ల రాంబాబు, సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి నైనాలశెట్టి మూర్తి, కేంద్ర కమిటీ సభ్యులు బుగతా బంగార్రావు, జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మానుకొండ లచ్చబాబు, ఐప్వా నాయకులు కాకర కుమారి మతుకు కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.


వినియోగదారులు చట్టాలపై అవగాహన

పెద్దాపురం : పెద్దాపురం మండలం వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దాపురం మండలం ఆర్ బి కొత్తూరు సచివాలయంలో వినియోగ దారులకు వినియోగదారుల చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ప్రభుత్వం సరఫరా చేసిన వినియోగదారుల అవగాహన మ్యాగజైన్స్ను పంపిణీ చేశారు. అనంతరం సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ వినియోగదారుల చట్టాలపై అవగాహన పెంపొందించడం ద్వారానే వినియోగదారులు పూర్తిస్థాయిలో న్యాయం పొందగలుగుతారన్నారు. ఈ సందర్భంగా ఆయన చట్టాల గురించి వివరించారు. సదస్సులో పంచాయితీ కార్యదర్శి జే పద్మరాజు, సచివాలయ కె.సురేఖ, సంఘ కార్యదర్శి ఎం భాస్కరరావు, కెవిపి లక్ష్మీనాలంటెర్లు పాల్గొన్నారు.

సామర్లకోట వైస్ ఎంపిపి-1గా పేర్నీడి ఏకగ్రీవం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మొదటి వైస్ ఎంపిపిగా గొంచాల వైసిపి ఎంపిటిసి పేర్నీడి వెంకటరాయుడు ఏకగ్రీవంగా ఎనికయ్యారు. మండల మొదటి వైస్ ఎంపిపి విజయపురం-2 ఎంపిటిసి మలిరెడ్డి సూర్యావతి ఆకస్మిక మరణంతో ఈ ఎన్నికను నిర్వహించారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మంది రంలో పెద్దాపురం ఆర్డీఒ కెవిన్ ప్రసాదం ఎన్నికల రిటర్నింగ్ అధికా రిగా ఎన్నికను నిర్వహించారు. వైస్ ఎంపిపి-1 పదవికి వైసిపి తరపున ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో రిటర్నింగ్ అధికారి ప్రసాద్ ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు ప్రకటించారు. మండల మొదటి ఉపాధ్యక్షులుగా గొంచాల గ్రామ ఎంపిటిసి పేర్నీడి వెంకట రాయుడు అభ్యర్థిత్వాన్ని మాధవ పట్నం-2 ఎంపిటిసి మేడిశెట్టి దుర్గాదేవి ప్రతిపాదించగా, పెద బ్రహ్మదేవం-1 ఎంపిటిసి మలకల సూర్యారావు బలపరచడంతో ఎన్నికను ఖరారు చేశారు. నూతనంగా ఎన్నికైన మండల ప్రజా పరిషత్ మొదటి ఉపా ధ్యక్షులు వెంకట రాయుడును సామర్లకోట జెడ్పిటిసి ఎలిశెట్టి అమృత నరేష్, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, ఎంపిడిఒ డిశ్రీలలిత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విప్పర్తి వీర సాయిబాబు, పలువురు ఎంపిటిసిలు, కార్యాలయ సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా వైఎస్ ఎంపిపిగా ధ్రువీకరణ పత్రాన్ని పొందిన అనం తరం పేర్నీడి వెంకట రాయుడు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దా పురం నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ దవులూరి దొరబాబును మర్యాదపూర్వకంగా కలిసి కతజ్ఞతలు తెలుగా దొరబాబు ఆయనను అభినందించారు.


వైస్ ఎంపిపి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న పేర్నీడి వెంకటరాయుడు

కళాతపస్వి మృతికి సంతాపం

ప్రజాశక్తి - పెద్దాపురం

కళా తపస్వి కె.విశ్వనాథ్ మతికి పెద్దాపురం మండల ప్రజానాట్య మండలి కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ సంగీతం, ఉత్తమ సాహిత్యం, ఉత్తమ విలువలతో కూడిన ఆణి ముత్యాల లాంటి సినిమాలను తీసిన ఆయన సినీ పరిశ్రమలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ కేదారి నాగు, మండల అధ్యక్ష, కార్యదర్శులు మంతెన సత్తిబాబు, రాంగం వీర్రాజు, సీనియర్ కళాకారులు దారపు రెడ్డి కృష్ణదారపు రెడ్డి సత్యనారాయణ, మహపాతిన రాంబాబు, కూనిరెడ్డి అప్పన్న తదితరులు ఉన్నారు.

పిచ్చికుక్క దాడిలో 14 మందికి గాయాలు

ప్రజాశక్తి - కోటనందూరు, గోపాలపురం

కోటనందూరు బిహెచ్, కోట,గోపాలపురం కరిచర్లగూడెంలో పిచ్చికుక్కలు దాడి చేసి 14 మందిని గాయపర్చాయి. జోగి గోవిందయ్య భీమ ముసలయ్య, ముల్లల వేణమ్మ, అచ్యుత స్వామి, గొప్ప శ్రావణిలతో పాటు మరి కొందరిని కోటనందూరు పిహెచ్సిలో ప్రథమ చికిత్స అనంతరం తుని ఏరియా ఆసుపత్రిలో చేర్పారు. బాధితులను సర్పంచ్ జగతల వీరబాబు ఎంపిటిసి మాకిర్యాల రావు పరామర్శించారు. బోగిశెట్టి ఏసుకర్రుల, కోల సత్యవతి, పరాన్ సత్తార్, మీసాల సత్యనారాయణ గోపాలపురం సిహెచ్సిలో వైద్యం చేయించుకున్నారు.

నవరత్నాలతో పేదల ఇళ్లలో వెలుగులు

ప్రజాశక్తి - అమలాపురం

నవరత్నాలతో పేదల ఇంట్లో వెలుగులు ప్రసరిస్తున్నాయని మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. శుక్రవారం ఆయన గోడి, గోడిలంక గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా పర్యటించి సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మాడేళ్లలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందించామన్నారు. పార్టీలు, రాజకీయాలకతీతంగా అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. ఇళ్లరుణాలు, గానుగుని సమస్యలను పలువురు మంత్రి దృష్టికి తీసుకెళ్చారు. వీటిని పరిశీలించి పరిష్కరిస్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు. అర్హత ఉండి ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకుంటే 90 రోజుల్లో ఇంటి స్థలం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పినిపే శ్రీకాంత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

తలకు గాయమైతే ...చెయ్యి తీసే వరకు తెచ్చారు..

-జిజిహెచ్ వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం అంటూ తల్లి తండ్రుల ఆరోపణ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

తలకు గాయమై ఆసుపత్రిలో చేరితే... ఇప్పుడు చెయ్యి తీసేయకపోతే ప్రాణానికే ప్రమాదంటూ జిజిహెచ్ వైద్యులు అంటున్నారని బాధితురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పెళ్లి అయి రెండు నెలలు కూడా కాలేదు.. నాకు ఈ అమ్మాయి వద్దు అని అల్లుడి నుంచి వార్త... వైద్యుల నిర్లక్ష్యానికి గారాబంగా పెంచుకున్న ఒక్కగానొక్క కూతురు జీవితం ఇలా అయింది ఏంటి అంటూ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతూ ఆ కుటుంబం ఇప్పుడు న్యాయం కోసం పోరాడుతోంది. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా బురద కోట, కొండపల్లి ఏజెన్సీ గ్రామానికి చెందిన బిత్తిరి రాజు, లక్ష్మి కుమార్తె దివ్య సంక్రాంతి సెలవులకు హాస్టల్ నుంచి తమ వారిని తీసుకురావటానికి శంఖవరం మండలం వేళంగి వెళ్తుండగా ప్రమాదవశాత్తూ ద్విచక్ర వాహనం మీద నుంచి పడిపోగా తలకు గాయమైంది. వెంటనే వేమీ లేవని చెప్పి మందులు వాడితే తగ్గిపోతుందని వైద్యులు చెప్పడంతో కాకినాడ జిజిహెచ్లో గత నెల 14న చేరింది. తలకు గాయం కావ డంతో ప్రమాదం ఏమీ లేదని చెప్పి మందులు వాడితే తగ్గిపోతుందని వైద్యులు తెలిపారు. అయితే చేతికి సెలైన్ పెడితే ఎక్కడం లేదని సిబ్బందికి చెప్పినప్పటికీ వినిపించుకోకుండా అలాగే వదిలేయడంతో చేతి వరకు ఉబ్బి పోయిందని తల్లిదండ్రులు అంటున్నారు. అయితే ఆ రోజే అదే చేతికి ఇంజక్షన్ చేయడంతో నొప్పి తట్టుకోలేక విలవిల్లాడిన దివ్య లేదు మరుసటి రోజు పూర్తిగా నల్లగా మారిందని తల్లిదండ్రులు చెబుతు న్నారు. డాక్టర్లకు చూపించగా అక్కడ నర్సులకు చెప్పగా, సెలవులు కావడంతో వైద్యులు లేరని సిబ్బంది సమాధానమిచ్చారు. తరువాత డాక్టర్ వచ్చి చూసి నీరు పట్టిందని ఏం పరవాలేదని, ఆపరేషన్ చేసి నీరు తీసేస్తామని చెప్పి, చేతిని కోసి అలానే వదిలేశారన్నారు. తీరా చూస్తే ఇప్పుడు చెయ్యి తీసేయాలని, లేకపోతే ప్రాణానికి ప్రమాదం అని వైద్యులు అంటున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


చికిత్స పొందుతున్న బత్తిరి దివ్య

డాల్ఫిన్కు పోస్టుమార్టం

ప్రజాశక్తి - పెదపూడి

ఏపీ తయారు శివారు చిక్కాలలో డ్రెయిన్లో గురువారం మధ్యాహ్నం చిక్కిన డాల్ఫిన్ చేపకు శుక్రవారం ఉదయం పోస్టుమార్టం చేసి, కాలువగట్టు పక్కన గొయ్యి తవ్వి పూడ్చివేశారు. తహశీల్దార్ టి. సుబాష్, జిల్లా ఫారెస్ట్ అధికారి ఐ.వి.కె.రాజు తెలిపిన వివరాల ప్రకారం పశుసంవర్థక, మత్స్య శాఖ, రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల ఆధ్వర్యంలో డాల్ఫిన్ చేపకు పోస్టుమార్టం నిబంధనల ప్రకారం చేశారన్నారు. డాల్ఫిన్కు పశువైద్యులు ఫణీంద్ర, కిరణ్మయి, భరత్ పోస్టు మార్టం చేశారన్నారు. అయితే డాల్ఫిన్ ఉప్పు నీటిలో జీవిస్తుందని, చిక్కాలలో డ్రెయిన్లో రిజర్వేషన్ వచ్చిన తియ్యటి నీరు, బురద తగల డంతో జీవించలేక పోయిందని వైద్యులు తెలిపారన్నారు. అనంతరం దానిని గొయ్యి తవ్వి దానిలో పెట్టి పూడ్చి వేశారన్నారు. విఆర్ఓ జి. అంబిబాబు, ఫారెస్ట్ అధికా రులు శ్రీధర్రెడ్డి, ఉపేంద్రరెడ్డి, వసంతకుమారి, మత్స్యశాఖ ఎడిఓ నూకరాజు పాల్గొన్నారు.


డాల్ఫిన్కు పోస్టుమార్టం చేస్తున్న పశువైద్యులు

'సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం'

కపిలేశ్వరపురం : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిఎం జగన్మోహన్రెడ్డి కృషి చేస్తున్నారని ఎంఎల్ సి తోట త్రిమూర్తులు అన్నారు. మండలములోని కాలేరులో శుక్రవారం నిర్వహించిన 2వ రోజు 'గడపగడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఎంఎల్సి తోట పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటా పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు పి.వీరలక్ష్మి సూర్యనారాయణ, ఎంపిపి ఎం.సత్యవేణి, ఎంపిటిసి సభ్యులు టేకి శ్రీసత్యమయ్య, వై.గంగరాజు అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో సమన్వయం అవసరం

పెరవలి : అభివృద్ధి పనుల్లో సమన్వయం అవసరమని ఎంపిపి కార్నెడ్ల సీతారాం ప్రసాద్ సూచించారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల స్థాయి అధికారులు గ్రామాలకు వెళ్లేటప్పుడు స్థానిక ప్రజా ప్రతినిధులను కలుపుకుని ముందుకు వెళ్లాలని ఎంపిపి సూచించారు. ఎంపిడిఒ ఎస్.రమేష్ మాట్లాడుతూ అధికారులు సాధారణ సమావేశాలకు హాజరుకాకుంటే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కొమ్మిశెట్టి రామాంజిని, పంచాయతీ విస్తరణాధికారి పివిఎస్.నరసింహమూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రుణాలు మంజూరు చేయాలి

ఉప్పలగుప్తం : బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని భీమేశ్వర లైటింగ్, టెంట్, సౌండ్, జనరేటర్స్ అసోసియేషన్ మండల సమావేశం విజ్ఞప్తి చేసింది. ఉప్పలగుప్తంలో శుక్రవారం అసోసియేషన్ మండల అధ్యక్షుడు చెప్పెలి దుర్గారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. తమ భర్తల కోసం ఆరోగ్య జీవిత బీమా సదుపాయాలు కల్పించి తమ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. వర్తి, వ్యాపారం నిమిత్తం వెళ్లే కార్యక్రమాలు ప్రభుత్వం జరుపుకునేందుకు పోలీసుల నుంచి అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి కె.నరేష్, సంయుక్త కార్యదర్శి శీలం ఈశ్వరరావు, నెల్లి సత్యనారాయణ, శీలం నాగబాబు, ఎలిపే శ్రీనివాసరావు, ఆదినారాయణమూర్తి, పలివెల రాంప్రసాద్ పాల్గొన్నారు.

'రాహుల్ నాయకత్వాన్ని బలపరుద్దాం..'

ఉప్పలగుప్తం : హాత్ సే హాత్ జోడో అభియాన్ చేయి కలుపుదాం రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుద్దామంటూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలిశెట్టి హరిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం గోడపత్రికలు ఆవిష్కరించారు. ఇంటింటికీ గోడ పత్రికను పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలకు కలిసి పోలవరం జాతీయ ప్రాజెక్టు, విభజన హామీలు రాహుల్ గాంధీ వల్లే సాధ్యమని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అయితాబత్తుల సుభాషిణి అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దొనిపాటి విజయలక్ష్మి పార్టీ నాయకులు జోగి అర్జునరావు, గెద్దం సురేష్ బాబు, నిమ్మకాయల నాగేంద్ర ప్రసాద్, దామిశెట్టి జయ పాల్గొన్నారు.

దర్శకుడు విశ్వనాథ్ మృతికి మల్లిబాబు సంతాపం

ప్రజాశక్తి - మండపేట

కళాతపస్వి, సినీ దర్శకుడు కె.విశ్వనాథ్ మతి పట్ల తాపేశ్వరం సురుచి అధినేత పోలిశెట్టి మల్లిబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశ్వనాథ్తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పాశ్చాత్య ఒరవడిలో కొట్టుకొ పోతున్న తెలుగు వారిని భాషా, సంస్కతుల పట్ల గౌరవం కలిగించే చిత్రాలతో మేల్కొలిపిన దార్శనికుడని కొనియాడారు. తాను విశ్వనాథ్ను తరుచూ కలిసేవాడినని పేర్కొన్నారు. ఎంతో ప్రేమ ఆప్యాయంగా పలకరించే వారని గుర్తు చేసుకున్నారు. ఆయన మతి పట్ల సురుచి సిబ్బంది సంతాపం ప్రకటించారు.

పుంగనూరు ఆవుకు అంత్యక్రియలు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని గుమ్మిలేరులో రైతు రెడ్డి సత్యనారాయణమూర్తి చెందిన పుంగనూరు ఆవుకు శుక్రవారం శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఆవు ఆకస్మికంగా శుక్రవారం మృత్యువాత పడింది. దీంతో స్థానిక సర్పంచ్ గుణ్ణం రాంబాబు సమక్షంలో ఆవుకు అంత్యక్రియలు నిర్వహించారు. ఆవు 14 ఈతలతో రికార్డు స్థాయిలో పలు గిత్తలకు, పెయ్యి దూడలకు జన్మనిచ్చింది, ప్రస్తుతం ఈ ఆవు గర్భం దాల్చి ఉందని రైతు తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరిగిన పుంగనూరు ఆవుల అందాల పోటీలు, పాల దిగుబడి పోటీల్లో విజేతగా నిలిచిందని సర్పంచ్ గుణ్ణం రాంబాబు, ఎంపిటిసి సభ్యులు యార్లగడ్డ రమేష్చౌదరి తెలిపారు.

రూ.10 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేటలోని శ్రీనివాసపేటకు చెందిన సాకా ఆనంద్ ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి పరామర్శించారు. రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట జెడ్పిటిసి సభ్యులు గూడపాటి రమాదేవి, నాయకులు ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

బులియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం బులియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం సంఘ కార్యాలయంలో జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఆర్.సూరిబాబు, ప్రెసిడెంట్గా మేడిద త్రిమూర్తులు, కార్యదర్శిగా రాయుడు వీరాస్వామినాథన్, వైస్ ప్రెసిడెంట్గా ఎం.ప్రసాద్, గ్రెక్యాడ్, దుర్గా ప్రసాద్, ద్వారపూడి సత్యనారాయణరెడ్డి, సంయుక్త సత్యనారాయణ, ట్రెజరర్ సిహెచ్.కృష్ణ, సబ్ ట్రెజరర్ కె.శ్రీను, జాయింట్ సెక్రటరీగా వి.బ్రహ్మాజీ, సంఘ ముఖ్య సలహాదారులుగా బి.సత్తిబాబు ఎన్నికయ్యారు.

సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ షెడ్ల నిర్మాణం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని కాల్దరి, పాలంగి గ్రామాల్లో సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ షెడ్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని ఇఒపిఆర్డి ముత్యం వీరాస్వామి నాయుడు తెలిపారు. గ్రామాలను పరిశుభ్రంగా, పచ్చగా, ఆరోగ్యంగా ఉంచేందుకు ఈ షెడ్ల నిర్మాణం ప్రారంభించారన్నారు. ఇంటింటికి చెత్త సేకరణకు యూజర్ ఛార్జీలు చెల్లించి గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చగా, ఆరోగ్యవంతంగా మార్చాలని ఆయన కోరారు.

వైద్య శిబిరంలో కళ్లజోళ్ల పంపిణీ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మానవత శాఖ సహకారంతో, పరమహంస యోగానంద నేత్రాలయ సౌజన్యంతో వేలివెన్ను అయ్యప్ప స్వామి సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన నేత్రపరీక్ష శిబిరంలో 200 మందికి నేత్రపరీక్ష చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. వీరిలో 22 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించినట్లు తెలిపారు. 80 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.